క్లుప్తంగా

పంటలు నమోదు చేయించుకోవాలి



ఉడుములపాడులో పంట నమోదును పరిశీలిస్తున్న డీఏఓ టి.మోహన్‌రావు

డోన్ రూరల్ : రైతులు రబీలో సాగు చేసిన పంటలను నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి టి.మోహన్‌రావు సూచించారు. మండలంలోని ఉడుములపాడు గ్రామంలో గురువారం పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పంట నమోదును త్వరగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు పి.అశోక్‌వర్ధన్‌రెడ్డి, ఏఓ అబ్దుల్‌షఫి, రైతులు ఉన్నారు.

నేడు హిందూ ధర్మ సమ్మేళనం

కొలిమిగుండ్ల: సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక షిర్డీసాయి ఫంక్షన్ హాల్‌లో హిందూ ధర్మ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ధర్మప్రచారక్ శ్రీనివాసులు గురువారం తెలిపారు. పురవీధుల్లో గ్రామ సంకీర్తన ఉంటుందని, కార్యక్రమానికి పీఠాధిపతి పాండురంగనాథ భారతి స్వామి, రుక్మిణి మాతాజీ,అనంతానంద భారతితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటారని పేర్కొన్నారు.

6న సర్వసభ్య సమావేశం

డోన్ రూరల్ : స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో జనవరి 6వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామని ఎంపీడీఓ శ్రీనివాసులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని కోరారు. ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికలతో రావాలని సూచించారు.

నీటి సమస్యకు పరిష్కారం



మోటారును ప్రారంభిస్తున్న రామ్‌కో ప్రతినిధులు

కొలిమిగుండ్ల: మండలంలోని కోటపాడు గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యకు రామ్‌కో సిమెంట్ కంపెనీ వారు గురువారం పరిష్కారం చూపారు. గ్రామ పంచాయితీకి చెందిన మంచినీటి పథకం మరమ్మతులకు గురవడంతో గ్రామంలో నీటి సమస్య ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విషయాన్ని గ్రామపెద్దలు రామ్‌కో యూనిట్ హెడ్ రెడ్డి నాగరాజు దృష్టికి తీసుకెళ్లారు. కంపెనీ సామాజిక బాధ్యత కింద రూ.2 లక్షలతో కొత్త మోటార్,ఎలక్ట్రికల్ కేబుల్,పైపులు ఇతర సామగ్రి ఏర్పాటు చేసి ప్రారంభించారు.రెడ్డినాగరాజు,అడ్మిన్ హెడ్ రామరాజు, జనరల్ మేనేజర్ రవికుమార్ పాల్గొన్నారు.

రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలి

బేతంచెర్ల : రేషన్ పంపిణీని నిర్దేశిత ప్రదేశాల్లో వాహనాలను ఉంచి పంపిణీ చేయాలని తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి ఎండీయూ ఆపరేటర్లకు సూచించారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డోన్ సివిల్ సప్లై డీటీ రబ్బానీ ఆధ్వర్యంలో వీఆర్వోలు, డీలర్లు, ఎండీయూలతో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ వీఆర్వోల పర్యవేక్షణతో పాటు 50 కుటుంబాల పరిధిలోని వలంటీర్లు సమన్వయం చేసుకొని నిర్దేశించిన పాయింట్‌లో సరుకులు పంపిణీ చేయాలని చెప్పారు.సరుకుల పంపిణీపై లబ్ధిదారుల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని చెప్పారు. ఆర్‌ఐ శ్రీదేవి, వీఆర్వోలు ఉన్నారు.

నిందితుడు అరెస్ట్

అవుకు: మండలంలోని శింగనపల్లె గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని నాటుసారా కేసులో అరెస్ట్ చేశామని ఎస్‌ఐ విష్ణునారాయణ గురువారం తెలిపారు. గ్రామానికి చెందిన ఈడిగ బాలచంద్ర గౌడ్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో నాటుసారా అమ్ముతుండగా అదుపులోకి తీసుకొని 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించామని ఎస్‌ఐ వివరించారు.

జగనన్న కాలనీ ఏర్పాటుకు స్థల పరిశీలన



ఎస్సార్బీసీ కాలనీలో స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

అవుకు: జగనన్న కాలనీ ఏర్పాటు కోసం పట్టణ సమీపంలోని ఎస్సార్బీసీ కాలనీలోనున్న ఖాళీ స్థలాన్ని తహసీల్దార్ పోతుల ప్రసాద్ బాబు, ఎస్సార్బీసీ ఈఈ సురేష్ బాబు, బనగానపల్లె ఎంపీడీఓ శివరామయ్య గురువారం పరిశీలించారు. కాలనీలో మొదటి లే అవుట్‌కు సమీపంలోనే రెండో లే అవుట్‌ను సిద్ధం చేయనున్నారు. ఈ మేరకు ఎస్సార్బీసీ అధికారుల అనుమతులు తీసుకొని త్వరలోనే లే అవుట్‌ను రూపొందించేందుకు చర్యలు చేపడతామన్నారు. కాగా ఇప్పటి వరకు దాదాపు 400 మందికి పైగా లబ్ధిదారులు ఉన్నారని, ఇంకా ఇళ్లు లేని వారు దరఖాస్తు చేసుకుంటున్నారని అధికారులు చెప్పారు.

ఆణిముత్యాలను వెలికితీయడమే లక్ష్యం



పలుకూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ పోటీల్లో క్రీడాకారులు



ఖోఖో ఆడుతున్న బాలికలు



యు.కొత్తపల్లిలో వాలీబాల్ ఆడుతున్న దృశ్యం

బనగానపల్లె : గ్రామాల్లో దాగి ఉన్న క్రీడా ఆణిముత్యాలను వెలికితీయమే లక్ష్యంగా ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర పోటీలను నిర్వహిస్తుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పలుకూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈఓఆర్‌డీ గురుప్రసాద్,ఈఓ శ్రీనివాసులు,హెచ్‌ఎం గౌరిశంకర్ పీఈటీ శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శి నారాయణమ్మ పాల్గొన్నారు.

డోన్ రూరల్ : ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలు మండలంలో హోరా హోరీగా సాగుతున్నాయి. మండలంలోని యు.కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం వ్యాయమ ఉపాధ్యాయుడు సుధాకర్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు.

డోన్: స్థానిక జిల్లాపరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికల ఖోఖో పోటీలను మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ గురువారం ప్రారంభించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని డోన్‌కు పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షించారు. వైస్ చైర్మన్‌లు కోట్రికె హరికిషన్, జాకీర్‌హుసేన్, కమీషనర్ వెంకట్రామిరెడ్డి, ఎంఈఓ ప్రభాకర్ పాల్గొన్నారు.

అవుకు: స్థానిక-1, గుండ్లశింగవరం, రామాపురం-1, సంగపట్నం, చెన్నంపల్లె, ఉప్పలపాడు సచివాలయాల పరిధిలో గురువారం క్రీడా పోటీలు ఉల్లాసంగా జరిగాయి. క్రికెట్, వాలీబాల్, ఖోఖో,బ్యాడ్మింటన్, కబడ్డీ క్రీడల్లో క్రీడాకారులు ప్రతిభ చూపారు. నోడల్ అధికారులు తహసీల్దార్ పోతుల ప్రసాద్ బాబు, ఎంపీడీఓ వెంకటేశ్వరరెడ్డి, ఎంఈఓ-1,2 శ్రీధర్‌రావు, వెంకటేశ్వర రెడ్డి, ఏఓ వెంకటేశ్వర్లు, ఈఓఆర్‌డీ రామకృష్ణవేణి పాల్గొన్నారు.

బేతంచెర్ల: మండలంలోని ఆర్ కొత్తపల్లె, ఆర్‌ఎస్. రంగాపురం, బేతంచెర్ల, గూటుపల్లె, యంబాయి, ముద్దవరం, ఎం.పేండేకల్లు గ్రామంలో ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు ఎంపీడీఓ వెంగన్న, ఈఓపీఆర్డీ వెంకటరంగనాయకుల పర్యవేక్షణలో గురువారం కొనసాగాయి. ఆర్ఎస్ రంగాపురం, ఆర్ కొత్తపల్లె, ముద్దవరం,యంబాయి గ్రామాల్లో వాలీబాల్, ఎం.పేండేకల్లు, బేతంచెర్ల పట్టణం,గూటుపల్లెలో కబడ్డీ పోటీలు హోరాహోరీగా సాగాయి. పంచాయతీ కార్యదర్శులు కృష్ణమూర్తి, స్వామినాయక్, రంగస్వామి పాల్గొన్నారు.

సంజామల: క్రీడలతోనే శరీరానికి మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎంపీడీఓ నాగకుమార్ అన్నారు. మండలంలో సచివాలయ పరిధిలో నిర్వహించిన ఆడదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారం ఆకుమల్ల,ఆల్వకొండ సచివాలయల పరిధిలో నిర్వహించిన క్రీడలను ఎంపీడీఓ ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్సీ బాబు,ఈఓఆర్‌డీ పాపరాయుడు పాల్గొన్నారు.



టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభిస్తున్న ఎంపీడీఓ



ఖోఖో క్రీడాకారిణులను పరిచయం చేసుకుంటున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్



ఆర్‌ఎస్ రంగాపురంలో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న పంచాయతీ కార్యదర్శి



ముద్దవరంలో వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు



ఖోఖో ఆడుతున్న దృశ్యం

నివాళి

బనగానపల్లె రూరల్ : మండలంలోని కైప గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు సాధుల సత్యనారాయణరెడ్డి(62) గుండెపోటుతో బుధవారం రాత్రి మృతి చెందారు. గురువారం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వెంటనే గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి,జిల్లా యువజన విభాగం నాయకులు అంబటి రవికుమార్‌రెడ్డి, నాయకులు ప్రతాప్‌రెడ్డి, ప్రతాప్ ఎస్వీ పాఠశాల డైరెక్టర్ రామసుబ్బారెడ్డి ఉన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

డోన్ టౌన్ : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ వ్యాధిగ్రస్తులకు పట్టణ సబ్ సెంటర్ల డాక్టర్లు శబాజ్‌హుసేన్, మహర్షి గురువారం పౌష్టికాహారం పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ క్రమం తప్పకుండ మందులు, పౌష్టికాహారం తీసుకుంటే వ్యాధిని త్వరగా నిర్మూలించవచ్చని చెప్పారు. ఎంపీహెచ్ఈఓలు ప్రభాకర్,రాజశేఖర్‌రెడ్డి,హెల్త్ ఎడ్యుకేటర్ ఫాతిమా, సూపర్ వైజర్ చెన్నయ్య, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

డోన్ టౌన్ : కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి ఆధ్వర్యంలో పట్టణంలోని తారకరామ నగర్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. డీసీసీ ఉపాధ్యక్షుడు జనార్ధన్,నాయకులు శేషయ్య, జయరాం, నబిసా, అలీ, శేఖర్, రాజశేఖర్,సుబ్బు,మహేంద్రనాయుడు,మల్లికార్జున పాల్గొన్నారు.

మధ్యంతర భృతి ప్రకటించాలి

నంద్యాల(అర్బన్): పీఆర్సీ కమిషన్ సిఫార్సులు ఆలస్యమవుతున్న కారణంగా ఉద్యోగ సంఘాలతో చర్చించి ప్రభుత్వం మధ్యంతర భృతిని ప్రకటించాలని ఏపీ నాన్ గెజిటెడ్స్ ఆఫీసర్ అసోసియేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు వెంగళరెడ్డి కోరారు. స్థానిక కార్యాలయంలో గురువారం 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు దస్తగిరిరెడ్డి, నంద్యాల తాలూకా అధ్యక్షుడు మణిశేఖర్‌రెడ్డి, కార్యదర్శి హుసేన్‌రెడ్డి పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికే పథకాల అమలు



బనగానపల్లెలో మహిళకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని

బనగానపల్లె రూరల్ : పేదల అభ్యున్నతికే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలోని 91వ బూత్‌లోని బోయపేట,ఖాజీవాడ,లాల్‌మసిద్ ఏరియా,పాతరైస్ మిల్లు ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కాటసాని ప్రసాదరెడ్డి, అవుకు కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, కాటసాని ఓబులరెడ్డిలతో పాటు మండల కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీసుబ్బమ్మ, మార్కెట్ యార్డు చైర్మన్ దీవెనమ్మతో కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులున అడిగి తెలుసుకున్నారు. బుక్‌లెట్ అందజేసి పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ హయంలో పథకాల అమలు, ప్రస్తుతం అందుతున్న తీరును బేరీజు వేసుకొని ఏ పార్టీ ప్రజల కోసం పనిచేస్తుందో మీరు తేల్చుకోవాలని ప్రజలను కోరారు. కేవలం అర్హత ఆధారంగా పథకాలు అందజేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. కానీ టీడీపీ మాత్రం జన్మభూమి కమిటీ సభ్యులు, వారు సూచించిన ఆ పార్టీ వారికి మాత్రమే అందజేశారని గుర్తు చేశారు. మరోసారి బూటకపు మాటలు చెప్పి మభ్యపెట్టేందుకు చూస్తున్నారని, వారిని నమ్మొద్దన్నారు. ఎంపీడీఓ శివరామయ్య,ఎంఈఓ స్వరూప, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయికృష్ణ, విద్యుత్ ఏఈ శ్రీనివాసులు గ్రామ పంచాయతీ ఈఓ ఖలీల్, స్థానిక 91వ బూత్ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కేవీ సుబ్బయ్య, నాయకులు కట్టుబడి నవీన్, మండ్ల నాగరాజు, వెంకటరమణ,అబ్దుల్‌ఫైజ్, ఖాదర్, మౌలాలీ, కరీం, ఆరీఫ్, ఖాదర్, ఖాజామొహిద్దీన్, మహబూబ్‌వలి,బాషా, ముస్లిం మైనార్టీ విభాగం నాయకులు అత్తార్ జాహెద్,అనిల్,అంబటిరవికుమార్‌రెడ్డి, అలి ఉశేన్, సురేష్, యూనుస్,నీలిశ్రీనివాసులు కిశోర్,కృష్ణారెడ్డి,వెంకటసుబ్బయ్య, రామచంద్రారెడ్డి,బాలపక్కిర,కంబగిరి,వెంకటరెడ్డి నూకల వెంకటసుబ్బయ్య, గాథంశెట్టి వేనుగోపాల్,ఖానిక్,ఎవరెస్టుబాబు,హైదర్ పాల్గొన్నారు.

దత్తాత్రేయస్వామికి విశేష పూజలు



విశేష అలంకరణలో దత్తాత్రేయ స్వామి

శ్రీశైలంటెంపుల్ : శ్రీశైల దేవస్థానం గురువారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం కింద వెలసిన శ్రీదత్తాత్రేయస్వామికి విశేష పూజలను దేవస్థానం ఈఓ, అర్చకులు నిర్వహించారు. ముందుగా కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరగాలని వినాయకుడి ప్రత్యేక, అభిషేకాది అర్చనలు చేపట్టారు. అనంతరం దత్తాత్రేయస్వామికి అభిషేకాది, అర్చనలు చేసి ప్రసాద వితరణ గావించారు. పూజల్లో ఆలయ అధికారులు, పండితులు పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



ఏపీ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు రక్తపరీక్షలు చేస్తున్న దృశ్యం

బనగానపల్లె రూరల్ : ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థులు చలి కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివశంకరుడు తెలిపారు. గురువారం పట్టణంలోని రవ్వలకొండపైనున్న ఏపీ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహం, మహాత్మాజ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల, బీసీ వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్ష పరీక్షలతో పాటు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎక్కువగా జ్వరం, దగ్గు, జలుబు, వాంతులు, విరోచనాలు, గవదల వాపు వచ్చే అకాశం ఉందని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఎంపీహెచ్ఓ వెంకటేశ్వర్లు, ఎంఎల్‌హెచ్‌పీ రమేష్, సబ్ యూనిట్ ఆఫీసర్ కనకరత్నాచారి పాల్గొన్నారు.

కౌన్సిల్ మీట్‌లో 16 అంశాలకు ఆమోదం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

డోన్: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన గురువారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. పట్టణాభివృద్ధికి సంబంధించిన 16 అంశాలను మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ సభ ముందు ఉంచగా, కౌన్సిలర్లందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. రూ.84 లక్షల వ్యయంతో నారాయణ స్కూల్ నుంచి కోర్టు వరకు సీసీ రోడ్డు నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. మహాత్మగాంధీ విగ్రహంతో పాటు పొట్టి విగ్రహాల స్థానంలో కొత్త విగ్రహాలను ఏర్పాటు చేస్తామని, ఇన్నర్ వీల్ క్లబ్ కోసం నూతన భవనాన్ని నిర్మించేందుకు సభ అనుమతి కోరారు. మరిన్ని కార్యక్రమాలను సభ ముందు ఉంచారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్‌లు కోట్రికె హరికిషన్, జాకీర్ హుసేన్, డీఈ రసూల్, ఏఈ సురేష్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికతో చదివి మంచి ఫలితాలు సాధించాలి



మాట్లాడుతున్న జడ్జి హనీసా

ప్యాపిలి: విద్యార్థినులు సరైన ప్రణాళికతో చదివి మంచి ఫలితాలు సాధించాలని డోన్ జూనియర్ సివిల్ జడ్జి హనీసా తెలిపారు. స్థానిక కస్తూర్బాలో గురువారం విద్యార్థినులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. జడ్జి మాట్లాడుతూ పదో తరగతి, ఇంటర్ మీడియెట్ పరీక్షలకు విద్యార్థినులు ప్రణాళిక ప్రకారం చదవాలని సూచించారు. మంచి మార్కులు సాధించాలంటే చేతిరాత కూడా ముఖ్య పాత్ర పోషిస్తుందని, రాతపై దృష్టి సారించాలన్నారు. ఎస్ఐ రాజ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థినులకు ఏవైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ప్రత్యేక అధికారి ప్రియాంక ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

నంద్యాల: గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయిస్ అసోసియేషన్ 2024 సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ గురువారం తన చాంబర్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రవికుమార్, నంద్యాల జిల్లా అధ్యక్షుడు జయవర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కోనంకి సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ గోపీనాథ్, ట్రెజరర్ జగదీశ్వర్ రావు, జాయింట్ సెక్రటరీలు ఖాజా హుసేన్, శివ శంకర్, శీను, సభ్యులు నాగమల్లేష్, సుధాకర్ పాల్గొన్నారు.

అవగాహనతో కుష్టు వ్యాధి దూరం

నంద్యాల టౌన్: సరైన అవగాహనతో తగిన జాగ్రత్తలు తీసుకోవటం వల్ల కుష్టు వ్యాధిని నిర్మూలించవచ్చని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ తెలిపారు. పట్టణంలోని జగజ్జననీ నగర్‌లోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న లెప్రసీ సర్వేలో భాగంగా వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేస్తున్నారన్నారు. వ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించి వారికి పరీక్షలు నిర్వహిస్తామని, నిర్ధారణ అయితే వారిని వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి తగిన చికిత్స అందించేలా వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ శారద బాయి, భావన, పారా మెడికల్ ఆఫీసర్ విజయ కుమార్, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

నిబద్ధగా పనిచేయండి..

ఆశా కార్యకర్తలు నిబద్ధతతో పనిచేయాలని డీఎం అండ్‌హెచ్ఓ డాక్టర్ వెంకటరమణ సూచించారు. గురువారం స్థానిక కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలకు యూనిఫాం అందించారు. డాక్టర్ ప్రసన్న లక్ష్మీ, డెమో ఆఫీసర్ రవీంద్ర నాయక్, చిన్న వీరన్న ఉన్నారు.

పీహెచ్‌సీ నిర్మాణ పనులు ప్రారంభం



పునాదులు తవ్వుతున్న దృశ్యం

కొలిమిగుండ్ల: మండలంలోని అంకిరెడ్డిపల్లె సమీపంలోని తుమ్మలపెంట క్రాస్ రోడ్డులో ఉన్న షిర్డీసాయి బాబా ఆలయం ఎదురుగా పీహెచ్‌సీ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం రూ.2.50 కోట్లు మంజూరు చేయడంతో ఇటీవల ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి భూమి పూజ చేశారు. 2019 ఎన్నికల ప్రచారంలో భాగంగా అంకిరెడ్డిపల్లెలో పది పడకల ఆసుపత్రి (పీహెచ్‌సీ) నిర్మిస్తామని ఎమ్మెల్యే అప్పట్లో గ్రామస్తులకు హామీ ఇచ్చారు. హామీ నెరవేర్చడంలో భాగంగా పనులు వేగంగా సాగుతున్నాయి. ఆసుపత్రి అందుబాటులోకి వస్తే అంకిరెడ్డిపల్లెతో పాటు బందార్లపల్లె, తుమ్మలపెంట, గొర్విమానుపల్లె,మదనంతపురం గ్రామాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది.

తోటల పెంపకంపై దృష్టి సారించండి



ఆల్వకొండలో రైతులతో మాట్లడుతున్న సురేంద్ర కుమార్

సంజామల: ప్రభుత్వం తోటల సాగుకు రాయితీ అందిస్తుందని, రైతులు వాటి సాగుపై దృష్టి సారించాలని, జిల్లా అంబుడ్స్‌పర్సన్ సురేంద్ర కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని ఆల్వకొండ గ్రామంలో రైతులు సాగు చేసుకుంటున్న తోటలను పరిశీలించారు. రైతులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు.అనంతరం సంజామలలో ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించి ఉపాధి హామీ పథకం కింద తోటల పెంపకానికి ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీని రైతులు వినియోగించుకునేలా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఏపీఓ ప్రకాష్ రావు ఉన్నారు.

కుంట అభివృద్ధి పనుల పరిశీలన



కుంట పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ

బేతంచెర్ల: మండలంలోని హుస్సేనాపురం గ్రామ సమీపంలోనున్న బెల్లంమళ్ల కుంట అభివృద్ధికి ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో రూ.92 లక్షలు మంజూరయ్యాయి. కుంట అభివృద్ధి పనులను ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, వైస్ ఎంపీపీ రంగస్వామి, సింగిల్‌విండో అధ్యక్షుడు నారాయణ గురువారం పరిశీలించారు. పూడికతీత పనులతో పాటు, కట్ట నిర్మాణ పనులపై అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో మద్దిలేటి స్వామి ఆలయ మాజీ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, గూని నాగరాజు, చంద్రారెడ్డి, శివుడు, లింగారెడ్డి, గోరుమానుకొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



శివవరంలో సీసీ రోడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



ఆల్వకొండలో శిలఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని

అవుకు: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని శివవరం గ్రామంలో రూ.20 లక్షలు డీఎంఎఫ్ ఫండ్‌తో నిర్మించిన సీసీ రోడ్డు, ఎస్సీ కాలనీలో రూ.5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును, రూ.5 లక్షలతో నిర్మించిన శుద్ధజల కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రజా సంకల్ప యాత్ర ద్వారా పేదల కష్టాలను తెలుసుకొని నవరత్నాల ద్వారా సంక్షేమ పథకాలు అందించి ఆదుకుంటున్నారన్నారు. సర్పంచ్ వ్యాపర్ల భవ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, నాయకులు వ్యాపర్ల చిన్న సుబ్బారెడ్డి, వెంకటరామిరెడ్డి, గడ్డం శివారెడ్డి, శివశంకర్ రెడ్డి, తోకల ఓబులేసు, బండి పెద్ద ఉశేని, పీక్కర, గడ్డం క్రిష్ణారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, జనార్ధన్ రెడ్డి, రామిరెడ్డి, విరూపాక్షిరెడ్డి, రవి, వేణుగోపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, పక్కీరరెడ్డి,తులసిరెడ్డి పాల్గొన్నారు.

సంజామల: కుల,మత,ప్రాంతాలు,రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి లబ్ధిదారులకు అందుతున్నాయని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఆల్వకొండ గ్రామంలో రూ.20 లక్షలతో నూతనంగ నిర్మించిన సీసీ రోడ్డును ఎంపీపీ పోచా రమాదేవి,ఆల్వకొండ నాయకులు ఎస్సీ బాబు, నారాయణరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఎంపీడీఓ నాగకుమార్,ఆల్వకొండ సర్పంచ్ అందనం కుమారి, కో ఆప్షన్ మెంబర్ సాయి, నాయకులు మనోహర్ రెడ్డి,మాజీ సర్పంచ్ పోచా వెంకట్రామిరెడ్డి, ఆకుమల్ల సొసైటీ చైర్మన్ గౌరిగారి నాగేశ్వర్ రెడ్డి,రామిరెడ్డిపల్లె సర్పంచ్ సోమసుందర్ రెడ్డి పాల్గొన్నారు.